క్లుప్తంగా

### నేడు కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశం

చింతపల్లి : కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

### జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక


గణేష్

గుర్రంపోడు : మండలకేంద్రంలోని ఆదర్శపాఠశాలకు చెందిన విద్యార్థి భాషం గణేష్ జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.అపర్ణ, పీఈటీ జి. సత్యనారాయణలు తెలిపారు. ఫిబ్రవరిలో సిద్దిపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ప్రతిభ చూసి జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 27న హరియాణాలో నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో అండర్ 19 విభాగంలో నెట్‌బాల్ పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్‌ను వారు అభినందించారు.

### నేటి నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

అడవిదేవులపల్లి : మండలంలోని బాల్నేపల్లిలో గంగమ్మతల్లి జాతర సందర్భంగా ఈ నెల 26న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ రూ.20,016 ద్వితీయ రూ.10,016, తృతీయ రూ.5,016లు నగదు బహుమతితో పాటు షీల్డ్‌లు కూడా అందించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఎవరి కిట్లు వారిదేనని, ఆధార్ కార్డును తప్పని సరిగా తీసుకరావాలని, టీం సమయపాలన పాటించకుంటే క్రాస్ చేయనున్నట్లు తెలిపారు.అంపైర్‌దే తుది నిర్ణయం అని, ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. సమాచారం కోసం సెల్ నంబర్లు 8498015565, 6300880241, 9959989055 సంప్రదించవచ్చన్నారు.

### జేఈఈ మెయిన్స్‌లో కేఎల్ఎన్ విద్యార్థుల ప్రతిభ



పమ్మి చంద్రమౌళేశ్వర్‌రెడ్డి, వర్షిత్ సాయి

మిర్యాలగూడ : జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో పట్టణంలోని కేఎల్ఎన్ కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ గురువారం తెలిపారు. ఆల్ ఇండియాలో పమ్మి చంద్రమౌళేశ్వర్‌రెడ్డికి 271వ ర్యాంకు, డి.వర్షిత్ సాయి 2,811వ ర్యాంక్, ఆర్.శ్రీరామ్ 3395వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. మరో 20 మంది అడ్వాన్స్‌కు సెలక్ట్ అయ్యారన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పీఎల్ఎన్.రెడ్డి, హనుమంతరెడ్డి, చైతన్యలు అభినందించారు.

### రేపు నల్లగొండలో విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: నల్లగొండలో విద్యుత్ లైన్ మరమ్మతులు జరిగే ప్రాంతాల్లో ఈ నెల 27న ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటీ కాలనీ, తిరుమలనగర్, మీర్‌బాగ్‌కాలనీ, రాక్ హిల్స్‌కాలనీ, శ్రీనగర్ కాలనీ ప్రాంతాల్లో కరెంట్ నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

### పరిశుభ్రతతో మలేరియా వ్యాధి నివారణ


లింగగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

హుజూర్‌నగర్‌రూరల్ : పరిశుభ్రతతో మలేరియా వ్యాధిని నివారించవచ్చని కమ్యూనిటీ హెల్త్ అధికారి పద్మ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. మలేరియా వ్యాధి ఆడ అనాఫిలియస్ దోమ కుట్టడం వల్ల ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని తెలిపారు. చలి జ్వరంతో పాటు తలనొప్పి, ఒళ్లు నొప్పులు రావడం వ్యాధి లక్షణాలు అని తెలిపారు. కార్యక్రమంలో బసీ దవాఖానా డాక్టర్ వాణి, సూపర్‌వైజర్ పద్మ, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, రమేష్, విజయ, శ్రీలలిత, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దాహం తీరేదెలా?


ధ్వంసమైన నీటితొట్టి


నిరుపయోగంగా ఉన్న నీటితొట్టి

- శిథిలావస్థలో నీటి తొట్లు
- తాగునీటికి అల్లాడుతున్న మూగజీవాలు
- నిర్వహణ మరచిన అధికారులు
- వినియోగంలోకి తీసుకురావాలంటున్న ప్రజలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మూగజీవాల దాహార్తిని తీర్చడం కోసం గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటితొట్లు నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో నీటి తొట్లు శిథిలావస్థల్లో చేరుకున్నాయి. నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయక ముందు తిరుమలగిరి మండలంలో 15గ్రామపంచాయతీలు ఉన్నాయి. అప్పటికి నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు కాకపోవడంతో మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం ఒకొక్క నీటి తొట్టికి రూ.12వేల వరకు ఖర్చు చేసి నిర్మించారు. ఆయా గ్రామాల్లో పశువులు నీరు తాగేందుకు అనువుగా ఉన్న చోట వీటి నిర్మాణం చేపట్టారు. పశువుల సంఖ్య ఎక్కువ ఉన్న చోట ఒక్కో గ్రామానికి మూడు నాలుగు తొట్ల నిర్మాణాలు చేపట్టారు. ఆయా గ్రామాలకు సరఫరా చేసే తాగునీటి పైపులైన్ల ద్వారా నీటితొట్లను నింపి పశువులకు తాగునీటిని అందించాలి. కానీ ఏర్పాటు చేసిన సంవత్సరం పాటు నీటి తొట్ల నిర్వహణ బాగానే సాగిన ఆ తరువాత వీటిని పట్టించుకున్న నాథుడే కరువవ్వడంతో ప్రస్తుతం అవి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. దీంతో మూగ జీవాలు తాగునీటికి అల్లాడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి గ్రామాల్లో ఉన్న నీటి తొట్లను వినియోగంలోకి తీసుకురావాలని పాడి రైతులు కోరుతున్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం


వెంకటంపేటలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి : లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకటంపేట గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ స్థానంతో పాటు రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను పరిష్కరించే దిశగా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల నాగభూషణం, ఎవన్‌కుమార్, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్, శంకర్‌యాదవ్, రామకృష్ణ, మల్లయ్య, కొండల్, రాకేష్, అంజనేయులు, వెంకటయ్య, యాదయ్య, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్‌లో మద్యం పట్టివేత

మిర్యాలగూడ అర్బన్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రైల్వే, ఎక్సైజ్ పోలీసులు స్థానిక రైల్వే స్టేషన్‌లో గురువారం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఎస్ఐ కె.సాలకమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వేస్టేషన్‌లో చేపట్టిన తనిఖీల్లో 1వ ప్లాట్‌ఫాం వద్ద అనుమానస్పదంగా కనిపించిన రెండు బ్యాగులను గుర్తించామని, ఆ బ్యాగుల గురించి ఆరా తీయగా ఎవరూ స్పందించకపోవడంతో వాటిని తెరిచి చూడగా అందులో మద్యం బాటిళ్లు గుర్తించినట్లు తెలిపారు. రూ.25వేల 440 విలువ చేసే 27.9లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆమె వెల్లడించారు.

## మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

డిండి : మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ నాయకులు మే డే ఉత్సవాలకు సంబంధించి వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా, కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రవేశపెడుతూ కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు లింగమయ్య, జోహర్‌లాల్, బాల్‌రాజ్, జహంగీర్, మహేష్, గెలమ్మ, బాలమ్మ, లక్ష్మమ్మ, సాలమ్మ పాల్గొన్నారు.

## నందికొండలో ఇంటింటి సర్వే


సర్వే నిర్వహిస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని కాలనీల్లో మున్సిపల్ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వార్డుల వారిగా ఇంటింటికి తిరిగి ఎన్నెస్పీ క్వార్టరా? ప్రైవేటు క్వార్టరా? కులాయి కనెక్షన్ ఉందా? ఇంటికి అలాట్‌మెంట్ ఉందా? రిజిస్ట్రేషన్ అయిందా? ఇంట్లో ఎంతమంది ఉంటున్నారు. తదితర విషయాలను సేకరిస్తున్నారు. ఎన్నెస్పీ లెక్కలే కాకుండా పక్కా సమాచారం కోసం సర్వే నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం సుమారుగా 600 ఇళ్లు 58, 59 జీఓ ప్రకారం రిజిస్ట్రేషన అయ్యాయి. వాటికి మున్సిపాలిటీ నంబర్లు ఇచ్చి ఇంటి పన్ను వసూలు చేయాల్సి ఉంటుంది. ఎన్నికల అనంతరం నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నెస్పీ క్వార్టర్లను మున్సిపాలిటీ ఆధీనంలోకి తీసుకుంటుంది. మున్సిపాలిటీకి ఆదాయం లేకపోవడంతో నేటికి నీటి సరఫరాకు ప్రాజెక్టు నిధులనుండే నిధులు ఖర్చు చేస్తున్నారు. ఎన్నెస్పీ ఉద్యోగులే నీటిని సరఫరా చేస్తున్నారు.

## కార్మికులంతా కాంగ్రెస్‌కు అండగా నిలవాలి

చిట్యాల: లోక్‌సభ ఎన్నికల్లో అన్ని వర్గాల కార్మికులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలని ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ కోరారు. చిట్యాలలో గురువారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆర్టీసీతో పాటు వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లలో పనిచేసే సిబ్బంది, పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల సంక్షేమానికి పాటుపడుతోందన్నారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఏడాదికి రూ.12వేల చొప్పున సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. భువనగిరి, లోక్‌సభ అభ్యర్థులైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

## వేసవి సెలవులు ఇవ్వాలని వినతి


వినతి పత్రం ఇస్తున్న గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు

నల్లగొండ రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు వేసవి సెలవులు ఇవ్వాలని కోరుతూ గురువారం మహాత్మాగాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవికి ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. యూజీసీ నిబంధనల ప్రకారం ఆరు వారాలకు తగ్గకుండా వేసవి సెలవులు ఇవ్వాలని కోరారు. విద్యార్థులు, అధ్యాపకుల కోరిక మేరకు యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ కళాశాలలకు మే 10 నుంచి జూన్ 23 వరకు సెలవులు ప్రకటించాలని కోరారు.

## గుత్తాకు గాదరి బహిరంగ క్షమాపణ చెప్పాలి

- జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఇరిగి పెద్దులు, పక్కన యామ దయాకర్, తదితరులు

నల్లగొండ టూటౌన్: గుత్తా సుఖేందర్‌రెడ్డి వార్డు మెంబర్ నుంచి మూడు సార్లు ఎంపీగా, రెండు సార్లు ఎమ్మెల్సీగా, శాసనమండలి చైర్మన్‌గా ఎదిగిన మచ్చలేని నాయకుడని, దొంగనోట్లు, ఇసుక దందా, భూదందా చేసి వేలకోట్లు సంపాదించలేదని, స్థాయికి మించి ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండలోని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కనగల్ జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు యామ దయాకర్, అయితగాని స్వామిగౌడ్‌తో కలిసి మాట్లాడారు. ఎంతో మంది దళితులను రాజకీయాల్లోకి తీసుకువచ్చి వారిని ప్రోత్సహించారని తెలిపారు. తెలంగాణ కోసం పార్లమెంట్‌లో కొట్లాడిన సీనియర్ నేతపై అసత్య ఆరోపణలు చేయడం మంచిదకాదన్నారు. దాయి ఖర్చు లేకుండా ఎమ్మెల్సీ అయ్యాడన్న కిషోర్ మరి పైసలకు టికెట్లు అమ్ముకుంటారా అని ప్రశ్నించారు. ఇసుక దందా, భూదందా చేసి వేల కోట్లు సంపాదించినట్లు విమర్శలు ఎదుర్కొన్న నిన్ను తుంగతుర్తి ప్రజలు చిత్తుగా ఓడించారని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మునాసు వెంకన్న, బకరం వెంకన్న, హఫీస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ భార్గవ్‌వి అసత్య ఆరోపణలు


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ : బీఆర్ఎస్ పార్టీ నాయకులు తనను దూరం పెట్టారని, పార్టీ కార్యక్రమాలకు తనను పిలవడం లేదని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ చేస్తున్న ఆరోపణలను మానుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అన్నభీమోజు నాగార్జునచారి అన్నారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భార్గవ్‌కు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పార్టీలో పెద్దపీట వేశారని, పార్టీ పదవులతోపాటు మున్సిపల్ చైర్మన్ పదవిని సైతం అప్పగించినట్లు తెలిపారు. అయినా మేలు చేసిన పార్టీపై, భాస్కర్‌రావుపై విమర్శలు చేయడం సబబుకాదన్నారు. పార్టీ కార్యక్రమాలకు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావుతోపాటు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి కూడా పలుమార్లు భార్గవ్‌కు ఫోన్లు చేశారని అయినా స్పందించలేదన్నారు. అధికార దాహం కోసమే భార్గవ్, అతడి అనుచరులు పార్టీ మారుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ రోడ్‌షోకు ప్రణాళిక రూపొందించడానికి పలుమార్లు భాస్కర్‌రావు పిలిచినా రాలేదన్నారు. అధికార దాహం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరాలని భార్గవ్ అతడి అనుచరులు జానారెడ్డి ఇంటి వద్ద పడిగాపులు కాసారన్నారు. భార్గవ్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దంటూ ఆ పార్టీ నేతలే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఇకనైనా భార్గవ్ అసత్య ఆరోపణలు మానుకోవాలని లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బాసాని గిరి, సాధినేని శ్రీనివాస్, భీమ్లానాయక్, అంజన్‌రాజు, ఐల వెంకన్న, జాని, దినేష్, ఫయాజ్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, విష్ణు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం


మాట్లాడుతున్న డాక్టర్ కృష్ణమోహన్‌రెడ్డి

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరి చేరవని హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రి సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ జి.కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్వీ గార్డెన్‌లో న్యూమోనియా వ్యాధిగ్రస్తులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బ్రోకో న్యూమోనియా వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్ వంటి క్రిముల వల్ల ఊపిరితిత్తులకు ఇన్‌ఫెక్షన్ సోకి న్యూమోనియా వస్తుందని తెలిపారు.ధూమపానం చేసే వారికి, అతి చల్లని పదార్థాలు తీసుకోవడం వల్ల, కాలుష్యం బారిన పడడం వల్ల ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈ వ్యాధి ఉన్న వారికి ఊపిరితిత్తుల్లోని వాయు కోశా మార్గాలు సంకోచించడం వల్ల శ్వాస తీసుకోవడంలో తీవ్ర స్థాయిలో ఇబ్బంది కలగవచ్చని, వాయు మార్గాల్లో మంట వల్ల ఊపిరితిత్తులు తగినంత గాలిని తీసుకోవడానికి ఇబ్బందులు పడుతాయని తెలిపారు. ఈ వ్యాధిని సకాలంలో గుర్తించి సరైన చికిత్స అందిస్తే అతి తక్కువ ఖర్చుతోనే వ్యాధి తగ్గుతుందన్నారు. శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గడం వల్ల ఈ వ్యాధ/ సోకుతుందని, దీనిని అధిగమించేందుకు సంవత్సరానికి ఒకసారి ఇన్ఫ్లూఎంజా వ్యాక్సిన్‌ను తీసుకోవాలని, వరుసగా రెండు సంవత్సరాలు ఈ వ్యాక్సిన్‌ను తీసుకుంటూ వ్యాధిబారిన పడకుండా ఉండవచ్చన్నారు. పరిశుభ్రమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గిరిప్రసాద్, బాలాజీనాయక్, ఆస్పత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస్‌రెడ్డి, ఆసుపత్రి అధికారులు శ్రీనివాస్, వాసు కిరణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న రఘన్న యువసైన్యం సభ్యులు

అడవిదేవులపల్లి : మండల కేంద్రానికి చెందిన మహేశ్వరపు సోములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం ఈ విషయం తెలుసుకున్న కూరాకుల చిన రామయ్య తనయుడు కూరాకుల గోపి మృతుడి నివాసానికి వెళ్లి రఘన్న యువసైన్యం(కుందూరు రఘువీర్‌రెడ్డి) ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ సోములు కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. ఆయన వెంట రాపోలు పుల్లయ్య, బండి అంజనేయులు, గోపగాని హనుమంతు, ఆనంద్, బండి వెంకటనారాయణ, వెంకన్న, వెంకటేశ్వర్లు, రాము, శివ, అంజనేయులు, నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్థిక సాయం అందజేత**

చందంపేట : మండలంలోని ముర్పునూతల గ్రామ పంచాయతీ పరిధిలోని పాతూరు తండాకు చెందిన శంకర్‌నాయక్ కుమార్తె వివాహానికి ఎల్‌కేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన ఎలిజాల బాలరాజు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు మరో రూ.5వేలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌కేఆర్ ఫౌండేషన్ సభ్యుడు నవీన్‌రెడ్డి, గ్రామస్తులు ప్రశాంత్, బాబునాయక్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ


కాచారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

గుర్రంపోడు : మండలంలోని కాచారం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్‌డీఓ నాగిరెడ్డి గురువారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసేలా పనులు వేగవంతం చేయాలన్నారు. కేంద్ర వద్ద వసతులను ఆయన పరిశీలించారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం యాదయ్య, సెంటర్ ఇన్‌చార్జ్ సీసీ రాజేశ్వరి, వీఓ సునీత, కమిటీ మెంబర్‌లు పాల్గొన్నారు.

## కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలి

హుజూర్‌నగర్ : బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఏఐటీయూసీ, అనుబంధ ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రం ప్రభుత్వం హరించి వేస్తుందని ఆరోపించారు. కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్మిక వర్గం మే డే స్ఫూర్తితో సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇందిరాల వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు గుండు వెంకటేశ్వర్లు, అమరవరపు పున్నయ్య, ప్రజా సంఘాల నాయకులు ఎం.పాపారావు, డి.సత్యానందం, బి.సైదులు, పి.వెంకన్న, ఎల్.ధనమూర్తి, ఆర్.సుబ్బారావు, ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.వీరయ్య, డి.వీరస్వామి, పంకజ్, సంజయ్, జి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## మే 2న పార్లమెంట్ స్థాయి యువ సమ్మేళనం


కన్వెన్షన్ హాల్‌ను పరిశీలిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపే లక్ష్యంగా మే 2న మిర్యాలగూడలో బీజేవైఎం నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ యువ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ, రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అఖి, బీజేపీ అసెంబ్లీ ప్రబారీ గోగిరెడ్డి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం సమ్మేళనం నిర్వహణకు పట్టణంలోని ఎస్‌వీ కన్వెన్షన్ హాల్‌ను వారు పరిశీలించి మాట్లాడారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో యువకులు సైనికుడిలాగా పనిచేసి సైదిరెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. వారి వెంట బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు పెదమాం భరత్, రేవల్లి కిరణ్‌కుమార్, నాగార్జునసాగర్ అసెంబ్లీ కన్వీనర్ కడియం సైదులు పాల్గొన్నారు.

## ఓటమితో భగత్‌కు మతి భ్రమించింది

పెద్దవూర : మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ గత శాసనసభ ఎన్నికల్లో ఓడిపోవడంతో మతి భ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్ అన్నారు. ఈ నెల 22న బీఆర్ఎస్ పార్టీ రోడ్‌షోలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డిపై చేసిన వ్యాఖ్యలను గురువారం ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఖండించారు. లింగారెడ్డిని విమర్శిస్తే మరోసారి పెద్దవూరలో అడుగుపెట్టనీయమన్నారు. ఈ సమావేశంలో నాయకులు కత్తి ముత్యాల్‌రెడ్డి, పూరె వెంకన్న, నడ్డి అంజనేయులు, కర్నాటి మధుసూధన్‌రెడ్డి, కిలారి మురళీయాదవ్, కోట అంజి, నడ్డి లక్ష్మయ్య, బోడ్డు వెంకట్, మల్లికార్జున్, సతీష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర జెండాలు ఆవిష్కరించాలి

నల్లగొండ టౌన్ : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా అన్ని యూనియన్లు కార్మిక వాడల్లో ఎర్ర జెండాలను ఆవిష్కరించి ప్రదర్శనలు నిర్వహించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మేడే స్ఫూర్తితో కార్మిక వర్గ ఐక్యత సాధిస్తూ మత తత్వ విధానాలు అవలంబిస్తున్న బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా నాయకులు జిట్ట నగేష్, ఒంటెపాక వెంకటేశ్వర్లు, అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, తాడువాయి రమేష్ పాల్గొన్నారు.

## 'పెండ్లిపాకల' బాధితులకు న్యాయం చేస్తాం


వినతులను పరిశీలిస్తున్న ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ నీల

కొండమల్లేపల్లి: పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపు బాధితుల సమస్యలు పరిష్కరించి న్యాయం చేస్తామని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ నీల పేర్కొన్నారు. పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపు గ్రామమైన గాజీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 109 ఎకరాలకు సంబంధించి ముంపు బాధితుల నుంచి గురువారం ఆమె దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ముంపు బాధితుల సమస్యలు తెలుసుకునేందుకు రావడం చర్చనీయాంశంగా మారింది. ఆమె వెంట నల్గొండ ఆర్ఐ అశ్విని, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గుండాల వెంకటయ్య తదితరులున్నారు.